తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
23 మార్చి 2025
పేజీలు : 10




## ప్రమాదకరంగా.. రిక్వెస్ట్ బస్ స్టాప్

### ప్రమాద రహిత స్థలంలో ఏర్పాటు చేయాలని ప్రజల వినతి

**జడ్చర్ల, మార్చి 21 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట దగ్గర 44వ జాతీయ రహదారిపై ఐబి బంగ్లా ఎదురుగా రోడ్డు అండర్ బ్రిడ్జి సమీపంలో హైదరాబాద్ వెళ్లే రోడ్డులో ఉన్న రిక్వెస్ట్ బస్ స్టాప్ తో ప్రమాదం పొంచి ఉంది. వివరాల్లోకి వెళితే కావేరమ్మపేట దగ్గర జాతీయ రహదారిపై అండర్ బ్రిడ్జి వేసే క్రమంలో రోడ్డును తవ్వి మట్టిని తొలగించి రోడ్డు వేశారు. రోడ్డు వేసే క్రమంలో రహదారిపై ఆర్.అండ్.బి అతిథి గృహం సమీపంలోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం ఎదురుగా ఉన్న రిక్వెస్ట్ బస్ స్టాప్ వెనకాల 10 ఫీట్ల లోతు మట్టిని తీసి సబ్ రోడ్డు వేశారు. దాంతో బస్ స్టాప్ వెనకాల మట్టి లేక బస్ స్టాప్ పరిస్థితి ప్రమాదకరంగా మారింది. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం వచ్చిన సమయంలో రిక్వెస్ట్ బస్ స్టాప్ కూలే ప్రమాదం ఉంది. కావున బస్ స్టాప్ ను తొలగించి ఇప్పుడు ఉన్న బస్టాప్ నుంచి కొంత దూరం ముందుకు ప్రమాద రహిత స్థలంలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనికి తోడు అండర్ బ్రిడ్జి వేసిన తర్వాత రిక్వెస్ట్ బస్ స్టాప్ నిరుపయోగంగా మారింది. బ్రిడ్జి పై నుండి హైదరాబాద్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు అతివేగంగా రావడంతో రిక్వెస్ట్ బస్ స్టాప్ దగ్గర ఆగే పరిస్థితి కూడా లేదు. అలాగే జాతీయ రహదారి మీదుగా వెళ్తున్న వాహనదారులు రిక్వెస్ట్ బస్టాప్ ఉందని అక్కడ పార్కింగ్ చేయడంతో వేగంగా వస్తున్న వాహనాలకు ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. అలాంటి ప్రమాదకరమైన రిక్వెస్ట్ బస్టాప్ ను జాతీయ రహదారి అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బస్ స్టాప్ ను తొలగించాలని కావేరమ్మపేట, జడ్చర్ల, పరిసర గ్రామాల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

# పనులను వేగవంతం చేయాలి

### కడ నిధులతో చేపట్టిన పనులపై సమీక్షించిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** కడ కింద మంజూరైన నిధులతో నారాయణ పేట జిల్లాలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాలోని మద్దూరు,గుండుమల్, కొత్తపల్లి, కోస్గి మండలాల అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణ పేట్, వికారాబాద్ జిల్లాల అధికారులతో వేర్వేరుగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల న్నారు. మంజూరు అయిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.నారాయణ పేట జిల్లాలోని కోస్గి, మద్దూర్ మండలాలలో ఇంకా చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారుల నుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మద్దూరు, కోస్గి మండలాల పరిధిలో మద్దూరు నుంచి లింగాల్ చేడ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, నారాయణ పేట నుంచి మద్దూర్ వరకు రోడ్డు విస్తరణ, కోటకొండ నుంచి మద్దూరు వరకు, రావుల్ పల్లి నుంచి మద్దూరు వరకు బీటీ రోడ్ల నిర్మాణాలు ఏ ఏ దశలో ఉన్నాయని ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుండుమల్, కొత్త పల్లి మండల కాంప్లెక్స్ పనులు ప్రారంభమయ్యాయా లేదా అని సంబంధిత శాఖ అధికారులతో ఆరా తీశారు. ఆయా మండలాలలో విద్యుత్ శాఖ పరంగా ఏర్పాటు చేయాల్సిన సబ్ స్టేషన్లు, రోడ్డు విస్తరణ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా విద్యుస్ స్తంభాల ఏర్పాట్ల గురించి విద్యుత్ శాఖ అధికారులతో చర్చించారు. మద్దూరు, గుండు మాల్, కొత్త పల్లి, కోస్గి మండలాల పరిధిలో మిగిలిన అర్హులను గుర్తించి వారికి గృహజ్యోతిని అమలు చేయాలని ఆమె ఆదేశించారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రధాన రహదారి విస్తరణ.అంతర్గత రహదారుల నిర్మాణాల గురించి అడిగారు. పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. మద్దూరు, కోస్గి మండలాల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రోడ్ల విస్తరణ పనుల విషయంలో పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో పంచాయత్ రాజ్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బిఎస్ఈ వసంత్ నాయక్, ఈఈ శ్రీధర్ రెడ్డి, డిఈ రాములు, విద్యుత్ శాఖ డి.ఈ. నరసింహారెడ్డి, పీఆర్, ఆర్అండ్‌బి ఏఈలు పాల్గొన్నారు.

## పూర్తి కొత్తదశకు వచ్చిన తర్వాతనే యంత్రాలు వినియోగించాలి

**- అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 22 (జనం సాక్షి ):** పొలం పూర్తి కోత దశకు వచ్చిన తర్వాతనే యంత్రాలు వినియోగించి పంట కోయించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో సమావేశ హాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి హార్వెస్టర్ వాహనాల యజమానులతో ఖరీఫ్ వరి కోతలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రస్తుతం వరి కోతలు సాగుతున్నందున హార్వెస్టర్ యజమానులు బ్లోయర్ ఆన్‌లో ఉండాలని, 18-20 మధ్యలో ఆర్పియం ఉండాలని, ఏ 2-బి 1 గేర్ మధ్యలో నడవాలని, సూచిం చారు పంట పూర్తిగా కోతకు వచ్చిన తర్వాత కోయడం ద్వారా తేమ శాతం, తాలు, గడ్డి లేకుండా నాణ్యమైన పంట వచ్చే అవకాశం ఉం దని, రైతు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రానికి వెళ్లి రైతులకు తగు సూచనలు ఇవ్వాలని సూచి ంచారు. రైతులు ధాన్యం శుభ్రపరిచిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లాలని చెప్పారు. జిల్లాలో 496 కొనుగోలు కేంద్రాలు ఏర్పా టు చేస్తున్నట్లు చెప్పారు. అధికారులు సమన్వయంతో వ్యవహరి ంచి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.




# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 22 (జనంసాక్షి):** మెదక్ జిల్లాలో నిన్న అకాల వర్షం వల్ల అలాగే నర్సాపూర్ నియోజకవర్గంలోని వరి,మరియు వివిధ రకాల పంటలు వేసి నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆర్థిక పరంగా ఆదుకోవాలని శనివారం అసెంబ్లీ సమావేశం లో నర్సాపూర్ నియోజకవర్గ, ఎమ్మెల్యే సునితాలక్ష్మా రెడ్డి స్పీకర్ గారిని కోరారు. అలాగే కొల్చారం మండలం పోతన శెట్టిపల్లి చౌరస్తా టీ జంక్షన్ వద్ద భారీ ఈదురుగాలులతో చిరు వ్యాపారులు జీవనోపాధి నిమిత్తం ఏర్పాటు చేసుకున్న రేకుల డబ్బాలు లేచిపోయి జీవనోపాధి కోల్పోయిన విషయాన్ని శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రస్తావించారు.

**జరిగిన నష్టాన్ని పరిశీలిస్తూ... బాధితులకు కొండంత ధైర్యాన్ని నింపిన ఎమ్మెల్యే:**

భారీ ఈదురు గాలులతో నష్టపోయిన చిరు వ్యాపారులను ఆదుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పూతలశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద శుక్రవారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో హర్షిత రెస్టారెంట్, ఆర్ఆర్ రెస్టారెంట్, శ్రీ దుర్గా భవాని ఫుడ్ కోర్ట్ తో పాటు పలు చిరు దుకాణాలకు నష్టం వాటిల్లింది. చిరు వ్యాపారులంతా జీవనోపాధి కోల్పోయారు. విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. శనివారం సాయంత్రం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కొల్చారం మండలంలోని టీ జంక్షన్ వద్ద జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

బాధితులను ఓదార్చారు. జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి ప్రభుత్వపరంగా నష్టపోయిన చిరు వ్యాపారుల ందరినీ ఆదుకోవాలని, విద్యుత్ పనులను చేపట్టి విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యే వెంట తాసిల్దార్ మమ్మల్ గఫర్ మియా, ఎంపీవో కృష్ణవేణి, గిర్దవర్ ప్రభాకర్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొరబోయిన మంజులా కాశీనాథ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, నరేందర్ రెడ్డి,యాద గౌడ్, గౌరీ శంకర్, సిద్ధి రాములు, వేమారెడ్డి, కరెంటు రాజా గౌడ్, లింగోల చెన్నయ్య, పాండ్ర వెంకటేశం, సోమ నరసింహులు , శ్రీకాంత్, చలం యాదగిరి, రంగారెడ్డి, తుక్కాపూర్ ఆంజనేయులు, పశుపతి, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## తల్లి ఇద్దరు పిల్లలు మిస్సింగ్

**నర్సాపూర్ మార్చి 22 (జనం సాక్షి)**



నర్సాపూర్ పట్టణం సునీత లక్ష్మారెడ్డి కాలనీకి చెందిన తల్లి ఇద్దరు పిల్లలు కనిపించకుండా పోయారని ఎస్సై లింగం తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పిల్లముల్ల సిరివెన్నెల తన కుడి చేయి విరిగిందని వైద్యం నిమిత్తం తన ఇద్దరు పిల్లలు శ్రీయుత,మన్విత్ లను తీసుకొని షాపూర్ లోని ఆసుపత్రికి వెళ్లి వస్తానని ఈ నెల20న ఉదయం సమయంలో ఇంటి నుంచి వెళ్ళిరని అప్పటి నుండి ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని ఆమె భర్త భూపతి రాజు చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికిన ఎటువంటి ఆచూకీ లభించలేదని శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

## మైనార్టీల అభివృద్ధికి కృషి



**శివ్వంపేట,మార్చి 22 జనంసాక్షి :**
మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికీ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన ముస్లిం, మైనార్టీ సోదరులకు శనివారం ఆయన స్థానిక మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా నవీన్ గుప్తా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయం గా ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వారాల గణేష్, మండల పరిషత్ మాజీ కొప్షన్ సభ్యులు సయ్యద్ దావూద్, షేక్ అలీ, బుక్క అలీ, వర్రె మల్లేష్ యాదవ్, వంజరి గౌరీ శంకర్, వజ్జ శ్రీనివాస్, బిజిలిపూర్ సత్తయ్య, దావూద్ చాకలి శ్యామ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారం

**బిజినేపల్లి మార్చ్ 22 (జనం సాక్షి):**
ఈ విశ్వంలో సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారం అని , నీరు ఎక్కడ ఉంటే అక్కడ ఆహ్లాదం వెల్లివిరుస్తుందని బీసీ సంఘం నాయకులు గంగన మోని శివ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 2010-11 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గంగన మోని శివ మాట్లాడుతూ ఇప్పుడు మనం సంరక్షించే ఒక్కోనీటి బొట్టు భవిష్యత్తు అవసరాలను తీరుస్తుంది అన్నారు. వృధాగా పోయే వర్షపు నీటిని ఒడిసి పట్టి అట్టి నీటిని సంరక్షించుకుంటే భూగర్భ జలసంపద పెరుగుతుందని వివరించారు . ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఐదేళ్లుగా ప్రయాణికులకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్య క్రమంలో శాశాని సంతోష్ జాజాల ఆంజనేయులు శీర్ణం పరమేష్ రాములు, జానీ ప్రసాద్ భాస్కర్ రెడ్డి, వీరస్వామి రమేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ భూమి ఆక్రమణ



- **హద్దులు ఏర్పాటు చేసిన రెవిన్యూ అధికారులు**

**లింగాల మార్చ్ 22 (జనం సాక్షి)**
కోమటికుంట గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ సంబంధించిన ఇనాం భూమిని కొంత మంది ఆక్రమించుకుని వ్యవసాయం చేసుకుంటున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో శనివారం రెవిన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ ఎత్తపు లక్మన్ రావు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 165 లో 12.35 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించుకుని వ్యవసాయం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇట్టి విషయంపై ఆలయ చైర్మన్ లక్మన్ రావు, గ్రామస్తులు కలిసి ఈ నెల 10 తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు తహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పోలీసుల సహకారంతో రెవిన్యూ అధికారులు సర్వేయర్ రాంబాబు,ఆర్ఐ అనిల్ గ్రామ కార్యదర్శి సురేందర్ గ్రామ పెద్దలు యువకులు సమాక్షంలో ఆక్రమణకు గురైన భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు. ఆలయ భూమిని ఆక్రమించుకున్న ఆక్రమదారుల మధ్య రెవెన్యూ అధికారుల మధ్య వాగ్వివాదం జరిగినప్పటికీ పోలీస్ సహకారంతో హద్దులు ఏర్పాటు చేశాం

## భిన్నత్వంలో ఏకత్వమే దేశ గొప్పతనం : సీఐ

**జడ్చర్ల, మార్చి 22 (జనం సాక్షి):**



భిన్నత్వంలో ఏకత్వం అనే భావన కల్గియుండటమే భారతదేశ గొప్పదనమని జడ్చర్ల సీఐ కమలాకర్ పేర్కొన్నారు. శనివారం జడ్చర్ల మండలం ఉదండాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పౌరులందరూ మన దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతులు, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాల గురించిన అవగాహన, పరిచయం కల్గివుండాలని అన్నారు. ప్రధానంగా విద్యార్థులు కనీసం రాష్ట్ర సరిహద్దు రాష్ట్రాల గురించి తెలుసుకోవాలని అన్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లో భాగంగా విద్యార్థులకు మహారాష్ట్ర వంటకాలను రుచి చూపించారు. మహారాష్ట్రీయుల వేషధారణలను వేయించారు. మరాఠీ పాటలకు నృత్యాలను చేయించారు.



చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. మరాఠీ భాషా పదాలను, వాక్యాలను పరిచయం చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ అధ్యక్షురాలు పుష్ప, ఉపాధ్యాయులు సురేంద్రనాథ్, పాండు నాయక్, రాందాస్, రామేశ్వరి, రమాదేవి, హిమబిందు, ప్రియదర్శిని, అర్చన, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వి నాయకుల ముందస్తు అరెస్టు

**నార్సింగి మార్చ్ 22 (జనంసాక్షి)**



బీ.ఆర్.ఎస్.వి రాష్ట్ర అధ్యక్షుడు కుర్వ పల్లయ్య యాదవ్ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి బయలు దేరకుండా స్థానిక ఎస్సై అహ్మద్ మోహి ఉద్దీన్ బీ.ఆర్. ఎస్.వీ యువ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు భూపతి రాజు, జోగు జీవన్ కుమార్ లను ఎస్సై అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బీ.ఆర్.ఎస్.వి విద్యార్థి విభాగం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయం అని అన్నారు. విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం పోరాటం చేసే వారిని అక్రమ అరెస్టులు చేయడం దారుణం అని అన్నారు. ఉద్యమాలు, అరెస్టులు తమకు కొత్త కాదని, పోరాడి సాధించుకున్న తెలంగాణ ను రాష్ట్ర యువతను ఆగం చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల పై దృష్టి పెట్టకుండా పరిపాలన పై దృష్టి సారించాలని, ఎన్నికలలో రాష్ట్ర యువత కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని మండిపడ్డారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**చిన్న శంకరం పేట మార్చ్ 22( జనం సాక్షి)**
మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు రెడ్డి మైసయ్యకు రూ.14000 చెక్కు కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు సాన సత్యనారాయణ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగులమధు, పసుల శేఖర్, బోయిన మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



## చిత్రపటాలకు పాలాభిషేకం



**గండిడ్ మార్చి 22 (జనంసాక్షి) :**
ఎస్సి వర్గీకరణ చట్టం అమలు సందర్భంగా శనివారం గండిడ్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలా భిషేకం చేశారు. వర్గీకరణ అమలు చేసిన. సందర్భంగా,కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత సంఘాల నాయకులు ఉమ్మడి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్, శ్రీనివాసరెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆశన్న, స్థానిక ఎంపీటీసీ బాలయ్య,ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు.బోరు కృష్ణయ్య, సొసైటీ డైరెక్టర్ బాలస్వామి,చెన్నప్ప,పులిందర్ రెడ్డి,కిష్టన్న, వివేకానంద్, దస్తయ్య,లక్ష్మారెడ్డి, ఆనంతయ్య, మల్కయ్య, చెన్నప్ప, వెంకటయ్య, జిన్నారం ఖజప్ప, మహేందర్, లోకేష్, రాములు,శ్రీనివాస్, వెంకటయ్య,కేశవులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ కోర్టును తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారి

**జడ్చర్ల, మార్చి 22 (జనం సాక్షి):**



జడ్చర్ల పట్టణంలోని గజ ఫుడ్ కోర్టును శనివారం ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్ తనిఖీ చేశారు. శుక్రవారం బిర్యానీలో బొద్దింక పడిందనే ఫిర్యాదు మీద విచారణ చేశారు. తనిఖీలలో భాగంగా హొటల్ యొక్క పరిశుభ్రత ప్రమాణాలను, హొటల్లోని మటన్ బిర్యానీ, కిచెన్ లోని ముడి పదార్థాలు నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నాయా లేదా అనే నిర్ధారణకు స్టేట్ ఫుడ్ లేబరేటరీ కి పంపించారు. ఇందులో కల్తీ నిర్ధారణ అయితే కేసు రిజిస్టర్ చేయబడుతుందని అధికారి తెలిపారు.

# మహేష్ కుటుంబాకి ఉద్యోగ అవకాశం కల్పించాలి

- రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలి
- బాధ్యులపై చర్య తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం డిమాండ్



**మక్తల్, మార్చి 22 (జనంసాక్షి)**
అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ఘాతానికి మృతి చెందిన మహేష్ కుటుంబానికి ఉద్యోగం అవకాశం కల్పించి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్తు ఘాతానికిమృతి చెందిన మహేష్ మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న యువకుడు మృతి చెందడం వలన ఆ కుటుంబం రోడ్డు పైన పడిందన్నారు. కుటుంబము మహేష్ పైననే ఆధారపడిందని అందుకు కోటి రూపాయల నష్టపరిహారం శాఖ పర్యంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మహేష్ మృతికి ప్రధాన బాధ్యులైన వారిపై శాఖ పరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన ఆయన డిమాండ్ చేశారు. సిబ్బంది నిర్లక్ష్యం వలన మహేష్ మృతి చెంది 24 గంటలు గడిచిన పై అధికారులు ఇప్పటివరకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన అనుమానాలను వ్యక్తం చేశారు. విద్యుత్ సబ్స్టేషన్లు మద్యం షాపులుగా మారి కిందిస్థాయి సిబ్బంది ఎప్పుడు చూసినా మద్యం మత్తులో ఉండడం వల్లనే ఈ సంఘటన జరిగిందని దీనికి శాఖ పరమైన చర్యలు తీసుకోకపోతే పార్టీ పరంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాను వెంబడే ఉంటానని వారి తల్లిదండ్రులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి శాంతింపజేశారు చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంబడి మాజీ మార్కెట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, ప్రధాన కార్యదర్శి చందాపురం అశోక్ కుమార్ గౌడ్, ఆ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి సన్నిధిలో ఎమ్మెల్సీ కవిత



**కొమురవెల్లి, మార్చి 22 జనంసాక్షి**
ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం దర్శించుకున్నారు. ఆలయనికి వచ్చిన ఎమ్మెల్సీకి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. మల్లన్న ఆలయంలో బోనం సమర్పించి, గంగిరెగు చెట్టు వద్ద పట్నం వేసి, గర్భలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కొమురవెల్లి మండలకేంద్రంలో తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్సీ కవిత పూలమాల వేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ చట్ట సభల్లో బి సీ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా, గతంలో మొక్కిన మొక్కును ఈరోజు తీర్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి,ఆలయ ఈఓ రామాంజనేయులు, ఆలయ అధికారులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, జాగృతి, బీసీ సంఘాల నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు జడ్పిటిసి సిద్ధప్ప కొండా శ్రీధర్ మెరుగు కృష్ణ బుడిగే గురువయ్య గౌడ్, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేవు



**మక్తల్, మార్చి 22 (జనంసాక్షి)**
అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేవని సిఐటియు నాయకులు పేరొన్నారు. రాష్ట్ర ంలో వివిధ రంగాలలో అసంఘటిత కార్మి కుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ధర్నాలు, ఆందోళనలకు పిలుపునివ్వండంతో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్, సిపిఎం మండల నాయకులు ఎల్లప్పను అక్రమంగా శనివారం ఉదయం దాసరి దొడ్డి గ్రామంలో ముందస్తు హౌస్ అరెస్ట్ చేయడం నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక నేతలను అరెస్టు పైన ప్రభుత్వం దృష్టిపెట్టడం కంటే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## సబ్ ప్లాన్ నిధులపైన శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి

**- దళిత వ్యతిరేక బడ్జెట్‌పై కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన**
**- కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న**




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 22(జనంసాక్షి):**
ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులపైన శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని తాడూరు మండలంలోని యంగంపల్లి గేటు దగ్గర శనివారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో బడ్జెట్‌పై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికా శన్న మాట్లాడుతూ 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్ల రూపాయలతో పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో 40,232 కోట్ల రూ. లతో ఎస్సీ అభివృద్ధి ఫండ్ క్రింద కేటాయించారని, అవి కేవలం కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని, ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదన్నారు.సబ్ ప్లాన్ నిధులలో జవాబుదారీ తనాన్ని పెంపొందించాలని, ఎస్సీ ఎస్టీ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు చర్చల సందర్భంగా దళితుల, గిరిజనుల సబ్ ప్లాన్ నిధులపై ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసి ఒక శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. బడ్జెట్ పై పునరా లోచన చేసి దళిత అభివృద్ధి శాఖకు మంత్రిని నియమించాలన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు సరిపడా నిధులు కేటాయించాలని, అంబేద్కర్ అభయ హస్తానికి ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయి స్తామన్న మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, పరశురాం, చిన్నయ్య, రామ చంద్ర, రాములు, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్‌లకు పాల్పడితే చర్యలు :ఎస్పై




**కృష్ణ, మార్చి 22 (జనం సాక్షి)**
ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల భరతం పడతామని కృష్ణ ఎస్సై నవీద్ స్పష్టం చేశారు. అమాయక ప్రజలను, యువకులను లక్ష్యం చేసుకుని ఎక్కువ డబ్బు సంపాదించుకోవచ్చని ఆశలు రేకెత్తించే బెట్టింగ్ నిర్వాహకులు ప్రజలను మోసగిస్తే కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని యువత వాటికి దూరంగా ఉండాలని ఎస్ఐ కోరారు.

## తెగులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**చిలప్ చేడ్/మార్చి/జనంసాక్షి :** మండలంలోని సోమక్కపేట గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పుణ్యవతి వరి పొలాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం వరి పైరులో చీడపీడలు,తెగులు రాకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ వరి పైరును కాపాడుకోవాలని తెలియజేయడం జరిగింది.వరి పైరులో ఆరుతడి యాజమాన్యం ద్వారా నీటిని సరఫరా చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ గౌడ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కృష్ణవేణి,దివ్యశ్రీ రైతులు కృష్ణ పాల్గొనడం జరిగింది.

## సత్యమ్మ దశదిన కర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి



**చేర్యాల (జనంసాక్షి) మార్చి 22 :**
జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తల్లి కొమ్మూరి సత్యమ్మ (88) ఈనెల 13న మృతి చెందారు. ఆమె దశ దిన కర్మ మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామంలో శనివారం నిర్వహించగా ఈకార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజా రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ రాష్ట్ర నాయకులు పాతూరి సుగుణమ్మ, ఆది సాయన్న, సిద్దిపేట, జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఆకుల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, పాతూరి ప్రశాంత్, మండల నాయకులు బూరుగు సత్తయ్య గౌడ్, మల్లం అంజయ్య, రాజు, మల్లేశం, రఘు తదితరులు పాల్గొన్నాం

## గురుకుల విద్యాలయాల ప్రవేశాలకు ఆహ్వానం



**మక్తల్, మార్చి 22 (జనంసాక్షి)**
మహాత్మా జ్యోతిబాపూలె తెలంగాణా వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బి.సి. బాలబాలికల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ, 7వ, 8వ, 9వ తరగతి లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ ప్రవేశాలకు ధరకాస్తూలు ఆహ్వానిస్తున్నామని మక్తల్ మహాత్మా జ్యోతి రావు పూలె ప్రధాన చార్యులు కె హెన్రీ శనివారం తెలిపారు. బి.సి, యస్.సి, యస్.టి, ఓ.సి, ఇ.బి.సి లకు చెందిన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. చివరి తేదీ మార్చి31 లోగా ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## బిఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టు



**కొమురవెల్లి మార్చి 22, జనం సాక్షి:**
బిఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి ముందస్తుగా కొమురవెల్లి పోలీసు అధికారులు బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్, సార్ల నవీన్, మ్యాకల నిఖిల్‌లను అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యల కోసం ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇచ్చారని తెలిపారు.

## ప్రజలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

**తూప్రాన్ మార్చి 22( జనం సాక్షి):** పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ పథకమని మనోహరాబాద్ మాజీ ఉపసర్పంచ్ వెంకటరెడ్డి తెలిపారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాకల ఝాన్సీ గ 34 వేల రూపాయలు వంగల అభిలాష్ రెడ్డి 50 వేల రూపాయల చెక్కును అందజేసిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ జావేద్ పాషా కాంగ్రెస్ నాయకులు శంకర్ నవీన్ కృష్ణారెడ్డి సన్నీ శ్రీనివాస్ రెడ్డి సతీష్ కిట్టు తదితరులు పాల్గొన్నారు.





## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 22 (జనం సాక్షి)**

మండల కేంద్రమైన కొండాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని వివిధ తరగతి గదులలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు. తాగునీటి వసతి కల్పించాలని,విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఓఆర్ఎస్ అత్యవసర మందులు అందుబాటులో ఉంచి వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతుండడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శత జయంతి వారోత్సవాలను జయప్రదం చేయండి : సీపీఐ



**చేర్యాల (జనంసాక్షి) మార్చి 22 :**

సీపీఐ 100 సంవత్సరాల శతజయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ పిలుపునిచ్చారు. శనివారం చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామంలో సీపీఐ, ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి దున్నేవాడికే భూమి దక్కాలని 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐ పార్టీకి మాత్రమే దక్కిందన్నారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సీపీఐ శతజయంతి వారోత్సవాల సభ సందర్భంగా ఈనెల 25న గాంధీ చౌరస్తా నుండి అంగడి బజారు వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం షాదిఖాన ఫంక్షన్ హాల్‌లో సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డిలు హాజరుకానున్నట్లు తెలిపారు. సీపీఐ కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, పొన్నబోయిన మహేందర్, దండబోయిన వెంకటేష్, బింగి లింగం, శిగుళ్ల నరేష్, పోకల కనకయ్య, దండబోయిన కనకయ్య, పోన్నబోయిన కనకయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, చిగుళ్ల బాబు, కుక్కల శ్రీకాంత్, మ్యాక ఎల్లయ్య, మ్యాక సిద్దయ్య, శిగుళ్ల నాగరాజు, పోతుగంటి భరత్ కుమార్, చింతల నకుడు, కనకయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసంలో నిరుపేద రెడ్డిలకు అవకాశం కల్పించాలి

**- రెడ్డి సామాజిక వర్గం నాయకుడు నరోత్తం రెడ్డి డిమాండ్**


**నంగునూర్ మార్చి 22 జనం సాక్షి**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుపేద రెడ్డి యువకులకు చోటు కల్పించాలని రెడ్డి సామాజిక వర్గం నాయకుడు బూసిరెడ్డి నరోత్తం రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతోపాటు రెడ్డి సామాజిక వర్గంలోని నిరుపేద రెడ్డిలకు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెడ్డి సామాజిక వర్గంలో కూడా ఆర్థికంగా వెనుకబడిన యువతి యువకులు ఎంతోమంది ఉన్నారని, వారు కష్టపడి చదువుకున్నప్పటికీ ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి దొరకక నానా అవస్థలు పడుతూ ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా

- నల్లకుంట ఆరోపణలపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ
- న్యాయ వివాదాలతోనే ఆక్రమణల తొలగింపు ఆలస్యమైయిందన్న అధికారులు



**జడ్చర్ల, మార్చి 22 (జనం సాక్షి):**

పట్టణంలోని నల్లకుంట చెరువు కబ్జా విషయంలో తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. నల్లకుంట ఎఫ్.టీ.ఎల్ పరిధిలో జరిగిన భూ కబ్జాపై వెంటనే చర్యలు తీసుకొని ఆక్రమణలను తొలగించాలంటూ గత ఏడాది సెప్టెంబర్ మాసంలో నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించానని అన్నారు. దీనికి సంబంధించిన వీడియో సాక్ష్యాన్ని కూడా మీడియాకు విడుదల చేశారు. జడ్చర్ల పట్టణంలోని బాదేపల్లి 14వ వార్డు పరిధిలో ఉన్న నల్లకుంట చెరువులో భూకబ్జా జరుగుతోందని ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సోదరుడు, ఆయన అనుచరుల ప్రమేయం ఉందంటూ కొంత మంది మీడియా, సోషల్ మీడియా వేదికగా చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. గత ఏడాది సెప్టెంబర్ 9న చంద్రా గార్డెన్స్ లో తాను మీడియా సమావేశం నిర్వహించిన సమయంలోనే నల్లకుంట చెరువులో భూకబ్జా విషయం తన దృష్టికి రాగా, కబ్జాలకు పాల్పడింది ఎవరైనా వారిపై చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ కమీషనర్, పోలీసుల సహాయంతో నల్లకుంట చెరువు ఎఫ్.టీ.ఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆ సమయంలో అక్కడే ఉన్న ఇరిగేషన్ ఇఇ కృష్ణమోహన్ ను ఆదేశించానని వివరించారు. అయితే ఆతర్వాత నల్లకుంటలో ఆక్రమణలు తొలగించక పోవడానికి న్యాయపరమైన వివాదాలే కారణమని తనకు అధికారులు చెప్పారని తెలిపారు. అక్కడ భూకబ్జా వెనుక ఎవరు ఉన్నారో అధికారులను అడిగినా తెలుస్తుందన్నారు. తాము ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదని న్యాయస్థానాన్ని ఆశ్రయించిన వ్యక్తులు ఎవరో తెలుసుకోకుండా తన సోదరుడు దుష్యంత్ రెడ్డి, ఆయన అనుచరుల మీద తప్పుడు ప్రచారం చేయడం తగదని చెప్పారు. తన మీద, తన సోదరుడి మీదా నిరాధారమైన ఆరోపణలు చేస్తే తాను సహించేది లేదని, అలాంటి వారిపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. భూకబ్జాలకు తాను వ్యతిరేకమని, ఎవరు కబ్జాలకు పాల్పడినా తాను సహించబోనని స్పష్టం చేసారు.

**ఆక్రమణలను తొలగిస్తాం: ఇరిగేషన్ డిఇఇ**

న్యాయపరమైన వివాదాల కారణంగానే నల్లకుంట చెరువులో ఆక్రమణల తొలగింపు ఆలస్యమైయిందని ఇరిగేషన్ శాఖ డిఇఇ కృష్ణ ఈ సందర్భంగా చెప్పారు. ప్రస్తుతం న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయిన నేపథ్యంలో నల్లకుం టలో ఉన్న ఆక్రమణలను తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఎఫ్.టీ.ఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలను తొలగించాల్సిందిగా మున్సిపల్ కమీషనర్, జడ్చర్ల ఎమ్మార్వోలకు లేఖలు రాసామని వెల్లడించారు.

# నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన



**మక్తల్, మార్చి 22 (జనంసాక్షి)**

జల సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని మఖ్తల్ న్యూనోబెల్ టాలెంట్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులను పాలమూరు మయూరి ఈకో పార్క్‌కు విహారయాత్ర తీసుకెళ్లి చెట్లు, మొక్కలు, నీటి పొదుపు పై వివరించారు. నీటిని చాలా జాగ్రత్తగా సంరక్షించాలని, నీటిని వృథా చేయరాదని సూచించారు. ప్రతి ఒక్కరి చేత నీటిని పొదుపు చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డైరెక్టర్ నాగరాజు, ప్రిన్సిపాల్ నిర్మల్, డైరెక్టర్ నింగప్ప, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో**

**నంగునూర్ మార్చి 22 జనంసాక్షి**

ప్రతి ఒక్కరు నీటి ప్రాముఖ్యతను గురించి తెలుసుకోవాలని పొదుపుగా వాడుకోవాలని నేటి నిల్వలు పెంచాలని సిద్దిపేట జిల్లా చిన్నకోడర్ మండలంలోని రాముని పట్ల, గోనేపల్లి గ్రామాల్లో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ ఎంపీ పీ ఎస్ పాఠశాల విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ, మనవ హారం నిర్వహించారు. బాలవికా సంస్థ మహిళా కోఆర్డినేటర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నేటి ప్రాముఖ్యత గురించి తెలుసుకొని భవిష్యత్తులో భావితరాలకు నీటి కొరత లేకుండా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని, ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, పొలాల వద్ద పా పాండ్స్ నిర్మించుకోవాలని పొదుపుగా వాటర్ వినియోగించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ఎంపీ పీ ఎస్ , ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ నాగరాజు రెడ్డి,తిరుపతి, మాజీ సర్పంచులు శ్రీనివాస్, స్వరూప, బాలవికాస మహిళ కోఆర్డినేటర్లు అన్న మేరీ,సుజాత లక్ష్మి, సరిత, విద్యార్థులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

**బాలవికాస ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం**

**కోహెడ మార్చి 22: ( జనం సాక్షి):**

ప్రపంచ నీటి దినోత్సవం మార్చి 22ను పురస్కరించుకొని మండలం లోని తంగళ్ళపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామంలో నీటి ప్రాముఖ్యతకు సంబంధించిన నినాదాలు చేస్తూ, భారీ ర్యాలీ నిర్వహించారు. నీటి కాలుష్య నివారణ చర్యలు తదితరమైన అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోటుబుక్ లు, పెన్నులు బాలవికాస సంస్థ వారు అందజేశారు.

గ్రామ మాజీ ఎంపీటీసీ కోనె శేఖర్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జి.యాదమ్మ, బాలవికాస మినరల్ వాటర్ ప్లాంట్ అధ్యక్షులు వెల్ది రాజేశం, ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, రంగనాయకి, అశ్విని, లక్ష్మీనారాయణ, బాలవికాస సూపర్వైజర్ సుమన్, సత్య నారాయణ, వాటర్ ప్లాంట్ సభ్యులు ప్రహ్లాద రెడ్డి, సంపత్, కిషన్, శేఖర్,రాజేందర్, రాయమల్లు,చంద్రం, గ్రామస్తులు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








# బడ్జెట్‌లో అంకెలు తప్ప ఖర్చు చేయడంలేదు




- చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి
- ఆటకెక్కిన అంబేద్కర్ అభయహస్తం పథకం
- డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 22 (జనం సాక్షి):** బడ్జెట్‌లో అంకెలు పెంచుతున్నారు తప్ప.. ఖర్చులు మాత్రం చేయడం లేదని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ విమర్శించారు. శనివారం మెదక్ లోని టిఎన్జీవో భవన్‌లో (డి హెచ్ పి ఎస్) మెదక్ జిల్లా మూడో మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో రూ 3,04, 965 కోట్ల రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దళితుల సంక్షేమానికి రూ 40,231, 61 కోట్లు కేటాయి ంచారని ఆరోపించారు.ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా రూ 750 కోట్లు కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేక పోయిందని విమర్శించారు. బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం చేయడం లేదని ఆవేదనవ్యక్తం చేశారు 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ లో నూటికి 30శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. 2023- 24 బడ్జెట్ లో రూ 13,617 కోట్లు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసన సభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు సరిపడ నిధులు కేటాయించాలని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామన్న మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి ఆకిరెడ్డి రాజిరెడ్డి,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పానుగంటి నందం, నూతన కౌన్సిల్ ఎన్నుకోవడం డి హెచ్ పిఎస్ జిల్లా నాయకులు బి సంతోష్, సంగమేశ్వర్, కిషన్ శ్రీనివాస్, భిక్షపతి,వినయ్, ఎర్రదాసు లక్ష్మణ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులపై నాయి బ్రాహ్మణుల్లో అయోమయం



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 22( జనం సాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల సెలూన్ షాపులకు ఉచితంగా విద్యుత్ అందజేస్తామని చెప్పినప్పటికీ వేళల్లో బిల్లు రావడంతో నాయి బ్రాహ్మణులు అయోమయంలో పడిపోయారని నాయి బ్రాహ్మణులు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణుల విద్యుత్ బిల్లు సమస్యల పరిష్కారం కోసం జిల్లా విద్యుత్ అధికారి శ్రీనాథ్‌ను శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ నాగభూషణం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు మేలు చేసేందుకు హెయిర్ సెలూన్లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. కానీ విద్యుత్ బిల్లులు మాత్రం వేలల్లో వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు బిల్లులు అడగటం లేదు కానీ నెల నెల విద్యుత్ బిల్లులు వేలల్లో రావడం వల్ల షాపుల యజమానులు మాత్రం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమస్యని పరిష్కరించాలని జిల్లా విద్యుత్ అధికారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా విద్యుత్ అధికారి సానుకూలంగా స్పందించారని నాయి బ్రాహ్మణుల సమస్యను పై అధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మురళి కృష్ణ, కోశాధికారి సత్యం, సంగారెడ్డి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు చేర్యాల ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో అర్ధరాత్రి చోరీ



**మక్తల్, మార్చి 22 (జనంసాక్షి)**

దేవాలయంలో అర్ధరాత్రి చోరీ జరిగిన సంఘటన మక్తల్ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. మక్తల్ పట్టణంలోని మౌనేశ్వర స్వామి దేవాలయంలో అర్ధరాత్రి ఆలయంలోకి ప్రవేశించిన దుండగులు గర్భగుడి తలుపు పగలగొట్టి హుండీ, పంచలోహ విగ్రహం ఎత్తుకెళ్లారు. హుండీ తాళాలు పగలగొట్టి అందులో నగదు తీసుకొని సమీప పొలాల్లో పడేశారు. హుండీలో దాదాపు 30 వేల వరకు ఉంటాయని, పంచలోహ విగ్రహం విలువ 50,000 ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మి తెలిపారు.

## విద్యార్థులకు కళ్లద్దాలు అందజేత

**మల్దకల్ మార్చి 22(జనంసాక్షి)**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం దృష్టిలోపంగల విద్యార్థులకు కళ్లద్దాలు అందజేశారు. విద్యార్థులకు ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు చేపట్టే ఆరోగ్య పరీక్షలలో భాగంగా గుర్తించిన దృష్టిలోపం గల విద్యార్థులకు ప్రభుత్వ వైద్యశాల గద్వాల వారు అందజేసిన కళ్లద్దాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్ విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జ్యోతి,సుజాత, వరలక్ష్మి,రమణమ్మ,లోకేశ్వరి, నాగేశ్వరరావు, నాగరాజు,జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## అభయుడిని దర్శించుకున్న జిల్లా జడ్జిలు

**ఉర్కొండ మార్చి 22 జనం సాక్షి**

మండలంలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో నాగర్ కర్నూల్ జడ్జి మహబూబ్నగర్ జడ్జి, కల్వకుర్తి జడ్జి శనివారం రోజు అభయుడిని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకడం జరిగింది .దేవాలయ కమిటీ చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ, పాలకమండలి సభ్యులు అతిథులకు శాలువతో సన్మానించారు. హైదరాబాద్ కు చెందిన



ధ్వజస్తంబ దాత కె హర్షవర్ధన్ రెడ్డి ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ఏర్పాట్లను పనులను పరిశీలించారు. దేవాలయ కమిటీ చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి పాలకమండలి సభ్యులు సన్మానించారు.

## నీటిని పొదుపు చేద్దాం- భవిష్యత్ తరాలకు అందిద్దాం



**కృష్ణ, మార్చి 22 (జనం సాక్షి)**

అంతర్జాతీయ నీటి దినోత్సవం, సందర్భంగా కృష్ణ మండలం ముడుమాల్ గ్రామం, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ ఆధ్వర్యంలో 1నుండి 5వ విద్యార్థులు గ్రామ పురవీధుల గుండా నీటి పొదుపు పై అవగాహన ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలలో నిత్యం జీవితంలో నీటి వినియోగం, నీటి ఆవశ్యకత, నీటి వనరుల సంరక్షణ, నీటి అవసరం, నీటి పొదుపు, నీరు వృధా చేయకుండా తీసుకోవే జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. తదనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులందరితో నీటి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ నిజగుణ శివయోగి, సర్వీస్ పర్సన్స్ యండి సోఫీ, శివమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ,చాంద్ బీ,సురేష్, మరియు గ్రామ ప్రజలు యండి మౌలా విజయ్ మోహన్ రెడ్డి, బషిర్, హనుమంతు, మారేప్ప, వీరేష్, ఉసేన్,రాజేష్, హన్మంతు, గుండప్ప, ఆశన్న , మారేప్ప, తాయప్ప, బాలప్ప, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం

**- వీరన్నపేట తాజా మాజీ సర్పంచ్ భిక్షపతి**



**చేర్యాల (జనంసాక్షి) మార్చి 22 :** నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం అని వీరన్నపేట తాజా మాజీ సర్పంచ్ కొండపాక భిక్షపతి అన్నారు. వీరన్నపేట గ్రామానికి చెందిన బింగి చిన్న కనకయ్యకు ఆరోగ్యపరమైన ఇబ్బ ందులతో ప్రైవేట్ ఆస్పత్రిలో చేరు వేలల్లో ఖర్చు అవ్వగా వాటిని సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా చెక్కు రూపంలో అక్షరాల 60 వేల రూపాయలు రావడంతో వచ్చిన చెక్ ను చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేష్ ఆదేశాలతో తాజా మాజీ సర్పంచ్ కొండపాక భిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షులు సుర్ద శ్రీకాంత్ చేతుల మీదుగా శనివారం లబ్ధిదారునికి అందజేశారు.

## అరెస్టులు అప్రజాస్వామికం

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్**

**చేర్యాల (జనంసాక్షి) మార్చి 22 :** అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ అన్నారు. చేర్యాల ఏఐఎస్ఎఫ్ నాయకులను శనివారం తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలిం చారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి నుండి ఎట్లాంటి కార్యక్రమాలు, పిలుపులేకున్నా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని ఈ అరెస్టును ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టైన వారిలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉన్నారు.



## కొమ్మూరి మాతృమూర్తి దశదిన కార్యక్రమంలో ప్రముఖులు



**చేర్యాల (జనంసాక్షి) మార్చి 22 :** జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి దశదిన కార్యక్రమానికి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మామిడాల ఝాన్సీ రెడ్డి, జనగామ మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, సీహెచ్ రాజారెడ్డి, తెలుగు సినిమా దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్‌తో పాటు 8 మండలాల అధ్యక్షులు, రెండు మున్సిపాలిటీల అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్ లు, డైరెక్టర్స్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కో ఆపరేటివ్ చైర్మెన్లు, డైరెక్టర్లు, దేవస్థాన డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులతో పాటు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ రాములపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కోహెడ మార్చి 22:( జనం సాక్షి):** మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల సిసిరోడ్డు పనులు ప్రారంభించారు. శ్రీరాములపల్లి గ్రామంలో కేంద్ర మంత్రి స్థానిక ఎంపీ బండి సంజయ్ కుమార్ స్పెషల్ ఈజీఎస్ గ్రాంట్ ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల సిసిరోడ్డు పనులను పంచాయతీ కార్యదర్శి ,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి జగన్మోహన్, తాజామాజీ ఉపసర్పంచ్ ఎడమల తిరుపతి రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పోలు శ్రీనివాస్, బిజెపి గ్రామశాఖ బూత్ అధ్యక్షులు ఎడమల రాజు, గొర్ల వెంకట స్వామి, బిజెపి నాయకులు చిగురు రాజిరెడ్డి, సంజీవరెడ్డి, ఎసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు వేముల విరస్వామి, మ్యాకాల అదిరెడ్డి, గడ్డం సంజీవరెడ్డి, కొమురవెల్లి, అంజయ్య, తదితరులున్నారు.

## హామీలను అమలు చేయాలి : సిపిఎం



**వీపనగండ్ల, మార్చి 23 (జనంసాక్షి)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బర్ డిమాండ్ చేశారు. శనివారం నాడు వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్స్ లిస్ట్ సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జబ్బార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ లో ముఖ్యమైన ప్రాధాన్యత కలిగిన రంగాలకు బడ్జెట్ కేటాయించడం విస్మరించారని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైన ఉద్యమం ప్రకటించి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణయ్య, మహబూబ్ బాషా, రవి ప్రసాద్, మండల నాయకులు బాల గౌడ్, వి.కృష్ణయ్య, ఆశన్న, ఈశ్వర్,నిరంజన్, నాగరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

- ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి

**మక్తల్, మార్చి 22 (జనంసాక్షి)**




ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడటం జరుగుతుంది అని అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మీ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని కావున యువత అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఎస్ఐ కోరారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని అంతేకాక బెట్టింగ్ నిర్వహించే వారిపై కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యువకులు క్రికెట్ బెట్టింగ్ ఆడే వారి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. యువత క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని జీవితాలు నాశనం చేసుకోవద్దని కోరారు. బెట్టింగ్ పాల్పడి ఆర్థికంగా అప్పులపాలై ఇంట్లో తల్లి దండ్రులకు చెప్పు కోలేక ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉంటుంది కావున అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## అక్రమ అరెస్టులు ఎంతకాలం : బిఆర్ఎస్వి



**ఉప్పునుంతల, మార్చి 21 జనం సాక్షి :** అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని ఎంత కాలం నడుపుతారని మండల టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి అన్నారు. రాష్ట్ర బిఆర్ఎస్వి అసెంబ్లీ ముట్టడిలో పిలుపుమేరకు ముందస్తు అరెస్టులు చేసి ఉప్పునుంతల పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని ప్రభుత్వంను కొనసాగిం చలేరని అన్నారు. ఇంతవరకు కాలేజీ విద్యార్థులకు స్కాలర్షిప్ గాని ఫీజు రియంబర్స్మెంట్ కానీ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్న రేవంత్ సర్కార్‌కు తగిన గుణపాఠం చెప్పడానికి దగ్గర్లోనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, బాలకృష్ణ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 విజేత అజయ్ రెడ్డికి సన్మానం

**పెబ్బేరు మార్చి 22 (జనం సాక్షి)**

పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన కీ.శే టీచర్ బాల్ రెడ్డి మనవడు గ్రూప్ 2 ఫలితాల్లో అజయ్ కుమార్ రెడ్డి సెలెక్ట్ అయ్యారు. రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంక్, జోగులాంబ జోన్ లోమొదటి ర్యాంకు సాధించినందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ నాయకులు యుగంధర్ రెడ్డి, బుర్రమోని రాములు యాదవ్, సత్యనారాయణ రెడ్డి, రణధీర్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉదాహరించారు.



## పెబ్బేర్ ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్‌పై కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు

**పెబ్బేరు మార్చి 22 (జనం సాక్షి)**



పెబ్బేరు మున్సిపల్ పరిధిలోనే ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేసన్‌పై విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి బాలవర్ధన్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి వనపర్తి జిల్లాలోని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ డిపిఆర్ ఓ సీతారాములు కు వేరువేరుగా ఫిర్యాదు చేశారు. బి రాజు అనే వ్యక్తి తన స్వప్రయోజనాల కోసం పెబ్బేరు ప్రెస్ క్లబ్ పేరుతో నకిలీ వాట్సాప్ గ్రూప్ ను తయారు చేసి, ప్రెస్ క్లబ్ పేరుపై కొత్త గ్రూపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ కమిటీ గా కొనసాగుతున్నామని రిజిస్ట్రేషన్ చేయించారని పేర్కొన్నారు. నిజమైన కమిటీ, ఇతర జర్నలిస్ట్ లను వారి అనుమతి లేకుండా యాడ్ చేసి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. రిజిస్ట్రేషన్ వ్యవహారానికి బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**కృష్ణ, మార్చి 22 (జనం సాక్షి):** మండలం కేంద్రంలో శ్రీ జ్ఞాన సంగమ ,పాఠశాలల్లో ముఖ్య అతిథిగా వ్యవస్థాపక అధ్యక్షులు గురుజాల్ శివరాజ్ పాటిల్ పాల్గొని స్వపరిపాలన దినోత్సవం ఘనంగా శనివారం నిర్వహించారు. విద్యార్థులే ఒక్క రోజు ఉపాధ్యాయులై పాటలు బోధించి చక్క గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయు లు అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో ఉపాధ్యాయులు అయినా సమాజానికి గొప్ప వెలుగును అం దిస్తామన్నారు.

ఈ కార్యక్రమాన్ని చూస్తున్న పుడు, వారికి స్వంత భావాలు వారిలో ఏర్పడ్డాయి, భవిష్యత్తులో బాగా చదువుకుని పెద్ద ఉద్యోగంలో చేరాలని, ఉపాధ్యాయు డిగా, ఎమ్ ఈవో, రాజకీయ నాయకుడిగా, జిల్లా కలెక్టర్‌గా, నమ్మకంగా, ఇలా నిజాయి తీగా పని చేయాలన్నారు. అధ్యక్షుడు శివ రాజ్ పటేల్, పిల్లలకు కూడా బాగా ప్రాక్టీస్ చేయాలని తెలిపారు. నిజ జీవితంలో ఉద్యోగం కోసం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకో వాలని, విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉపాధ్యాయులు, డాక్టర్, కలెక్టర్, ఎస్పీ లాయర్, వంటి ఉద్యోగాలు సాధించాలని తెలియజేశారు. తల్లి తండ్రుల, మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షీలా, మంజునాథ, శరణమ్మ, రాజేశ్వరి, ప్రభు, ఆప్పన, బహ్యా, సుజాత, పార్వతి, విష్ణు, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు ప్రశాంతంగా పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 22 (జనం సాక్షి ):**
పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల గురుకుల కళాశాల, మరియు పాఠశాల ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని శనివారం కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా చూసి..విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి. ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను చీఫ్ సూపరింటెండెంట్‌లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.



## మెగా రక్తదాన శిబిరంను విజయవంతం చేయండి

**మక్తల్, మార్చి 22 (జనంసాక్షి)**
మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని రక్తదాన శిబిరం క్యాంపు ఆర్గనైజర్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో నేడు సినీ నటుడు గ్లోబస్టార్ హీరో రామ్ చరణ్ జన్మదిన సందర్భంగా అభిమాన సంఘం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్, నారాయణపేట జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కిషన్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగి 45 కేజీల బరువు ఉన్న యువతీ,యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులతో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున రక్తదానం చేయాలని రామ్ కిషన్ కోరారు. మీరు ఇచ్చే ఒక రక్తం ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తహీనత, గర్భిణీ తల్లులకు అత్యవసర సమయంలో ఎంతో సహాయపడుతుందని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## యుద్ధప్రాతిపదికన చర్యలు..సరఫరా పునరుద్ధరణ

**పాపన్నపేట,మార్చి 22(జనంసాక్షి):**
గ్రామాలలో వెలుగు కొరకు విద్యుత్ శాఖ యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు చేపట్టింది. పాపన్నపేట మండల వ్యాప్తంగా శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం,భారీ ఈదురు గాలులతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.శనివారం సిఈ బాలస్వామి మండలంలో క్షేత్ర స్థాయిలో పర్యటించారు.అనంతరం ఆశాఖ అధికారులు,సిబ్బందితో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.పలు చోట్ల సుమారు 35 పోల్స్ విరిగి పడినట్లు తెలిసింది.విద్యుత్ సిబ్బంది 20 పోల్స్,మరమ్మతులు చేసి గ్రామాలకు విద్యుత్తు సరఫరా పునరుద్ధరించారు. కాగా..మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయలని సిఈ సిబ్బందికి ఆదేశించారు. ఈసందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ఈ శంకర్,డిఈ చాంద్ బాషా,ఏడిఈ శ్రీనివాస్,ఏఈ నర్సింలు,సిబ్బంది బాలప్ప,సమీర్ తదితరులు ఉన్నారు.



## వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ వేడుకలు





**మక్తల్, మార్చి 22 (జనంసాక్షి)**
వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నోడల్ డిగ్రీ కళాశాల ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై ప్రసంగించడానికి మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు శరణ్య, శివలీల ఎంపికై శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంవీఎస్ లో నిర్వహించిన పోటీలలో పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ తెలిపారు. తమ కళాశాల విద్యార్థినిలు ఎంపికై పాల్గొన్నందున ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటే : బిజెపి

**– బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ ఒక్కటేనని బిఆర్ఎస్ ఒకవైపు, కాదు కాదు బిఆర్ఎస్, బిజెపి ఒక్కటేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు పదే పదే విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు ఒక్కటే నని ఆరెండు పార్టీల ముఖ్య నాయకులు ఒకే వేదిక పెంచుకోవడమే నిదర్శనమని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ చెన్నై ఐటీసీ చోళ హెూటల్లో భేటీ కావడం ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. వీరిద్దరితో పాటు తమిళనా డు సీఎం స్టాలిన్, కేరళ సీఎం పినారయి విజయన్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివ కుమార్ పంజాబ్ ఆప్ నేత ఉన్నారని అన్నారు. వీరంతా దేశం కోసం ప్రజల కోసం పని చేస్తున్న బిజెపిని అడ్డుకోవాలని పని చేస్తున్నాయని అన్నారు. ప్రజలు వాస్తవాన్ని గుర్తించి ఆయా పార్టీల కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.



## నేడు పేటలో విద్యుత్ అంతరాయం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట పట్టణంలో ఆదివారం 23న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ లైన్లపై ఉన్న ఛెట్ల కొమ్మలను తొలగించినున్నట్లు అందుకుగాను విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ. మహేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని యాగిరి రోడ్డు ఫీడర్, చిల్డ్రన్స్ ఆసుపత్రి, సత్యసాయి ఫీడర్ లపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం చేపట్టినందుకు విద్యుత్ వినియోగదారులు, వ్యాపార సముదాయా యజమానులు ఈ విద్యుత్ అంతరానికి సహకరించాలని కోరారు.

## మాజీ గవర్నర్ నరసింహన్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు



**వనపర్తి,మార్చి22 (జనంసాక్షి):**
తమిళనాడు పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ నేతల బృందం మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసింది. ఆ పార్టీ కార్య నిర్వాహక అద్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు నేతృతంలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఎం.పి వద్దిరాజు, మాజీ ఎం.పి వినోద్ కుమార్,ఎం.ఎల్.సి శంభిపూర్ రాజు నరసింహన్ దంపతులను సత్కరించి, యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ విగ్రహాన్ని బహుకరించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి నరసింహన్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రస్తుతం తెలంగాణలో నడుస్తున్న రాజకీయ పరిస్థితులను చర్చించారు.

## ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

**సిర్గాపూర్ మార్చి 22 (జనం సాక్షి: )**
మండల పరిధిలోని కిషన్ నాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో శనివారం ప్రపంచ జల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ నీరు లేనిదే సమస్త జీవ కోటికి మనుగడ లేదని, అవసరానికి మించి వాడుతూ నీటిని వృథా చేస్తున్నామని, నీటిని వృథా చేయకుండా చూసుకోవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు పండరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు వరప్రదాయిని

**- బిఆర్ఎస్వి మండల నాయకులు గోవిందారం రవి, బిక్షపతి నాయక్**

**నంగునూరు, మార్చి 22 (జనంసాక్షి) :**
కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు వర ప్రదాయిని అని బిఆర్ఎస్వి మండల నాయకులు గోవిందారం రవి, బిక్షపతి నాయక్ అన్నారు. నంగునూరు మండలం ముంద్రాయి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్వి నాయకులు గోవిందారం రవి, బిక్షపతి నాయక్ మాట్లాడారు. రైతులకు రెండు పంటలకు నీళ్ళ అందించిన రైతుల మొఖంలో సంతోషాన్ని నింపిన ఘనత తెలంగాణ తొలి ముఖ్య మంత్రి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులదే అనే విషయం యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి తెలుసు అన్నారు. బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు గోవిందరం రవి, మాజీ అధ్యక్షులు భుక్య బిక్షపతి నాయక్,ఉపసర్పంచ్ లింగం,బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ కార్యదర్శి బోదాస్ శ్రీకాంత్ డి రాజు బన్నీ యాదవ్ నరేష్ సురేష్ జైపాల్ ఉపేందర్ అజ్జు హరి వంశీ హరీష్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బీచుపల్లిలో ఎమ్మెల్యే బండ్ల



**గద్వాల్ రూరల్ మార్చి 22(జనంసాక్షి) :**
ఎర్రవల్లి మండలం బీచుపల్లి ఆంజనేయ స్వామిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి దర్శించుకున్న దర్శించుకున్నా రు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు జన్మదిన సందర్భంగా బీచుపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.ఆర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పెద్దిరాజు పెద్దమ్మ కళ్యాణోత్సవం



**చిన్న శంకరం పేట మార్చ్ 22(జనం సాక్షి)**
మండలంలోని గజగట్ల పల్లి గ్రామంలో పెద్దమ్మ దేవాలయంలో పెద్దిరాజు పెద్దమ్మ కళ్యాణం ఉత్సవాన్ని శనివారం రోజు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఉదయం అభిషేకం మధ్యాహ్నం అమ్మవారి కళ్యాణం తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం పెద్దమ్మకు బోనాలు ఈ కార్యక్రమంలో ముదిరాజులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ మహిపాల్ నాయక్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య

**- ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్**

**చారకొండ, మార్చి 22 (జనంసాక్షి)**
మండలంలోని బోడబండతండాకు చెందిన అమరుడైన ఆర్మీ జవాన్ మహిపాలానాయక్ విగ్రహాన్ని గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగలు ద్వంసం చేయడం హేయమైనా చర్య అని ధర్మ సామజ్ పార్టీ మండల అధ్యక్షుడు చారకొండ చంద్రశేఖర్ మహారాజ్ అన్నారు. శనివారం ఆయన బొడబండతండానుసం దర్శించి ద్వసంసమైనా ఆర్మీ జవాన్ విగ్రహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మహనీయుల విగ్రహాలకు కనీస భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాలను ప్రతిష్టమైన భద్రతతో ఉంచాలని విగ్రహాలపై దాడులు నిర్వహించడం సరైంది కాదని అన్నారు. మహిపాల్ నాయక్ విగ్రహాన్ని ద్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐ శంషోద్దీన్ కు వినతి పత్రం అందజేశారు. కార్య క్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మల్లేష్, మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# గంకత్వ పూడికను తీసి మరమ్మతులు చేపట్టాలి



**సదాశివపేట మార్చి 22(జనం సాక్షి)**
మండల పరిధిలోని గంగకత్వ వాగు పూడికను తీసి మరమ్మతులు చేయాలని, రైతులందరికీ ఉపయోగపడే విధంగా ఈ గంకత్వను వినియోగంలోకి తీసుకొని రావాలని సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం తాసిల్దార్ సరస్వతికి వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సదాశివపేట మండలంలో గంకత్వ చెరువు మండల ప్రజలకు నిరుపయోగంగా తయారైంది అన్నారు. ఈ గంకత్వను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం మరమ్మత్తులు చేపించి రైతులందరికీ అందుబాటులో తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గంకత్వ ఆయకట్టు కింద 11 గ్రామాల ఉన్న చెరువులకు నీరు అందుతాయని, చెరువుల నిండడం వలన ఆ చెరువు కింద ఉన్న ఆయకట్టు మొత్తం పుష్కలంగా పంటలు పండే అవకాశం ఉందన్నారు. ఒకప్పుడు ఈ గంకత్వ కాలువనే ఈ మండలంలో ఉన్న రైతులకు ప్రధాన సాగునీరుగా ఉండేది. పాలకులు పట్టించుకోకపోవడం వలన ఈ గంకత్వ నిరు పయోగంగా తయారైందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో సదాశివపేట మండలంలో ఉన్న గంకత్వ పూడికకు చెరువుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిం చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదాశివపేట సిపిఎం నాయకులు భూషణం, ఎండి ఖయ్యూం, నర్సింలు, రాజు, శేఖర్, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న యుపిఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్



**ఉప్పునుంతల మార్చి 21, జనం సాక్షి :**
ఉప్పునుంతల మండల కేంద్రంలో ఈనెల 20న ప్రారంభమైన మండల స్థాయి యుపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ మూడవ రోజు చేరుకుంది. టోర్నమెంట్‌ను విక్షించేందుకు ముఖ్యఅతిథిగా స్థానిక న్యాయవాది, కంసాన్పల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ హాజరు అయ్యారు. మైదానంలో టాస్ ఏసి బ్యాట్ పట్టి క్రీడాకారుల ఉత్సాహం నింపారు. అదేవిధంగా గెలుపు ఓటమిలో సహజమని క్రీడాకారులకు పలు సూచనలు చేశారు అదేవిధంగా టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులకు భోజన వసతి కల్పించిన యువజన కాంగ్రెస్ నాయకులు ఉల్పర వెంకటేష్‌కి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు వెళ్లి వచ్చిన క్రికెట్ క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టు అప్రజాస్వామ్యం : బీఆర్ఎస్



**చారకొండ, మార్చి 22 (జనంసాక్షి)**
బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మెరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న చారకొండ బీఆర్ఎస్ నాయకులను శనివారం ఎస్ఐ శంషోద్దీన్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్లు శ్రీశైలంగౌడ్, తిరుమల్ రావులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు గజ్జె యాదయ్యగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నియంత పోకడలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జరుగుతున్న అన్యాయాల గురించి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందని అరెస్టులతో ఉద్యమాన్ని ఎవరు ఆపలేరని ఆయన పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండల యూత్ ప్రసిడెంట్ చింతపల్లి చండీశ్వర్ గౌడ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ గుండె యాదగిరిగౌడ్, మాజీ సర్పంచ్ సవారి జంగయ్యగౌడ్, నాయకులు చింతపల్లి రమేష్ గౌడ్, మారుపాకుల మహేష్ గౌడ్, కేశమోని మధుగౌడ్, ఆరేళ్ల సత్యంగౌడ్, కందికంటి శివగౌడ్, అర్జునయ్యగౌడ్, జెల్ల కృష్ణగౌడ్, ప్రశాంత్, చింతపల్లి మధుగౌడ్ ఉన్నారు.

## తహసిల్దార్ కార్యాలయానికి నో హెల్మెట్-నో ఎంట్రీ

**చిన్నశంకరంపేట, మార్చి 22, (జనం సాక్షి)**
నో హెల్మెట్-నో ఎంట్రీ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. చిన్నశంకరంపేట తహసీల్దార్ కార్యాలయంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల ప్రకారం నో హెల్మెట్-నో ఎంట్రీ అనే కార్యక్రమాలు నిర్వహించడం తహసీల్దార్ అబ్దుల్ మన్నన్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి రావాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ ఎంపీడీవో దామోదర్ తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని ఓ మహిళ ఆత్మహత్య

**పాపన్నపేట,మార్చి 22(జనంసాక్షి):**



ఉరి వేసుకుని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఊట్ల భువనేశ్వరి (33) గత కొంతకాలంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో తరచూ ఇంట్లో బాధపడుతుండేది. శుక్రవారం ఇంట్లో ఏవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కాసేపటికి ఇంట్లోకి వచ్చిన కుటుంబీకులు గమనించారు. చికిత్స నిమిత్తం అంబులెన్సులో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలికి భర్తతో పాటు ఇద్దరు కుమారులున్నారు. మృతురాలి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## మునిపల్లిలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం

**మునిపల్లి, మార్చి 22, (జనం సాక్షి) :**
మునిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. శనివారం సాయంత్రం మండలంలోని బుదేరా, కంకల్, లింగంపల్లి తదితర గ్రామాలలో దాదాపు గంటకు పైగా పలుచోట్ల వర్షం కురిసింది. భారీగా వీచిన గాలులతో పలుచోట్ల పలు వృక్షాలు, మామిడి తోటల లో మామిడి కాయలు నేలరాయి. బుదేరా 65వ జాతీయ రహదారిపై వాహనాలు, ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బుదేరాలో వడగండ్ల తో రోడ్డు నిండిపోయింది.



# తొలగిన జోగిపేట బస్టాండ్ కాంపౌండ్ వాల్ సమస్య



**జోగిపేట మార్చి22( జనం సాక్షి)**
జోగిపేట బస్టాండ్ కాంపౌండ్ వాల్ సమస్య ఎట్టకేలకు జోగిపేట బస్టాండ్ దారులన్నీ మూసివేశారు ఇటీవల అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు బస్టాండ్ సందర్శించి అక్కడ ప్రైవేట్ వాహనాల విచ్చలవిడి పార్కింగ్ బస్టాండుకు నాలుగు రహదారులు, ఇలా బస్టాండ్‌కు ప్రైవేట్ వాహన రద్దీ పెరిగింది. దీంతో ప్రయాణికులకు ఇబ్బంది అవుతుందని అటు ఆర్టీసీ అధికారులకు ఇటు మునిసిపల్ అధికారులకు తెలిసే విధంగా పత్రికాముఖంగా హెచ్చరించడంతో స్పందించిన అధికారులు హుటాహుటిన బస్టాండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ బస్టాండ్లో నెలకొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని వాటి పరిష్కారానికి మంత్రి దృష్టికి తీసుకెళ్లానని ఆయన తెలిపారు. వచ్చే వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు మంచినీటి వసతి కల్పించాలని ఆయన ఆర్టీసీ అధికారులను కోరారు కానీ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్టాండ్ వెనక భాగంలో ఒకరు వెళ్ళే విధంగా దారి వదలాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న పరీక్షలు



**చారకొండ. మార్చి 22 (జనం సాక్షి) :**
చారకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు శనివారం హిందీ పరీక్ష జరిగింది. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూర్బా బాలికల పాఠశాల విశ్వశాంతి విద్యా నిలయం జూపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొత్తం 177 మంది విద్యార్థులకు గాను 177 హాజరైనట్లుగా చీఫ్ సూపరిడింట్ కే. శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎలాంటి మాస్ కాఫీయింగ్ కు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎస్ఐ శంషుద్దీన్ పరీక్ష కేంద్రం వద్ద బందోవస్తు నిర్వహించారు.

## బుద్ధారం చెరువు కట్టను పరిశీలించిన ఆర్డీఓ



**రేవల్లి, మార్చి 22 (జనంసాక్షి)**
గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలోని పెద్ద చెరువును రిజర్వాయర్‌గా మార్చడానికి గతంలో జీవో రావడంతో చెరువు కట్టను వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం పరిశీలించారు. త్వరలో బండు పనులు ప్రారంభమైతాయని ఆయన అన్నారు. ప్రస్తుతం చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో 110 ఎకరాలు మునిగి ఉందని, బఫర్ జోన్ ఇంకా 100 ఎకరాలు అవసరం ఉందని పూర్తిస్థాయి సర్వే కూడా అయిపోయిందన్నారు. రైతులతో త్వరలో ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. అనంతరం వనపర్తి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం బుద్ధారం గండి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆర్‌డిఓ సుబ్రహ్మణ్యంకు తిలక్ రెడ్డికి దేవాదాయ శాఖ వారు శాలువాతో సన్మానించారు. ఆయన వెంట ఆర్ఐ యాదయ్య, ఎస్‌డిసిఎఫ్ డిపార్ట్మెంట్ వారు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఉన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి



**కృష్ణ, మార్చి 22 (జనం సాక్షి):**
మండలం గుడేబల్లూర్ శివారులో టైరోడ్ దగ్గర గ్రామ పంచాయతీ తరపున పంచాయతీ కార్యదర్శి రఘుస్వామి చలివేంద్రం ప్రారంభోత్సవం చేశారు. చలివేంద్రం ఏర్పాటు పట్ల ప్రయాణికులు, ప్రజలు అర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చే విధంగా చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యదర్శి రఘు స్వామికి, గ్రామ ప్రజలు, చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం అని, శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొంకల్ వేంకటేష్, జి గుండప్ప, మెకానిక్ అంజనేయులు, కొంకల్ రామకృష్ణ, నరసింహులు లైన్ మెన్, రాకెట్ వెంకటేష్, జి హుస్సేనప్ప ,నాగేశ్వరరావు, చవిటోళ్ళ తిమ్మరాజు, గ్రామపంచాయతీ వర్కర్స్, ఈ సురేష్ గౌడ్, సాయి చరణ్, ఎంపీడబ్ల్యూఎస్ తదితరులు, పాల్గొన్నారు.

## చెరువులో శవం ఎముకలు లభ్యం

**- సంగారెడ్డి రూరల్ ఎస్సై రవీందర్**



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 22 (జనం సాక్షి)**
సంగారెడ్డి మండలం చిమ్మాపూర్, ధర్మసాగర్ చెరువులో తుంగలో దాదాపు ఐదు నెలల క్రితం మృతి చెందిన శవం తాలూకు ఎముకలు దొరికినట్లు సంగారెడ్డి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు. చిమ్మాపూర్, ధర్మసాగర్ చెరువులో పూర్తిగా ఎముకలతో కూడిన శవం ఉందని గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీత భాయ్‌కి గ్రామస్తులు ఫిర్యాదు చేయగా సంగారెడ్డి రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి చెరువులో పరిశీలించగా దాదాపు మూడు లేదా ఐదు నెలల క్రితం చనిపోయిన మృతదేహం ఎముకలు కనిపించాయని మృతునికి నల్లని టీ షర్టు మధ్యన ఎరుపుగీతాలు తెల్ల గీతలు నల్లగీతలు ఉందన్నారు. కేసు నమోదు చేసి ఎముకలు శివపరీక్ష నిమిత్తం పంపినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

## నీటి పొదుపుపై విద్యార్థులకు అవగాహన



**శ్రీరంగాపూర్ మార్చి 22 ( జనం సాక్షి)**
ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో యూపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ బృందం నీటి ఆవశ్యకతను వివరిస్తూ బ్లాక్ బోర్డ్ పై నీటి ఆవశ్యకతపై చిత్రం వేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రతి నీటి బోట్టును పదిలంగా వాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇంటిదగ్గర గానీ ఎక్కడైనా గాని నీటిని వృధా చేయకుండా చూసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు మాట్లాడుతూ నీరు అనేది చాలా అత్యంత విలువైనదని, సమస్త జీవరాశికి నీరు అవసరమన్నారు, నీటిని వృధా చేస్తే భవిష్యత్తులో నీరు అందక ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి శ్రీనివాసులు, అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ గంటి హరీష్ బాలయోగి పుట్టిన రోజు వేడుకలు



**అంబేద్కర్ కోనసీమ జిల్లా (జనంసాక్షి, రవితేజ)**
అమలాపురం ఎంపీ గంటి హరీష్ (బాలయోగి) బర్త్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ గెల్ల అశోక్ (అంబాజీపేట వాయిస్ చైర్మన్), గుర్రాల అశోక్ కుమార్ (శానపల్లిలంక తెలుగుదేశం పార్టీ (గ్రామ కమిటీ మెంబర్) ఇతర సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## సురగౌని రామన్ గౌడ్ సతీమణి మృతి



**వీపనగండ్ల, మార్చి 23 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామానికి చెందిన సింగల్ విండో చైర్మన్ సురగౌని రామన్ గౌడ్ సతీమణి రాధమ్మ శనివారం ఉదయం హైదరాబాదులోని నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ మాజీ దర్శకుడు చాపల సాయిబాబా,యువ నాయకుడు ముంత శివ యాదవ్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, తదితరులు సంతాపం తెలిపారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

**- వ్యకాస జిల్లా అధ్యక్షులు వెంకట మావో**




**చేర్యాల (జనంసాక్షి) మార్చి 22 :**
ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించి వెంటనే బకాయి వేతనాలు అందించాలని అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, భూమిలేని నిరుపేద ఉపాధి కూలీల కుటుంబాలకు 12వేల రూపాయల చొప్పున ఆత్మీయ భరోసా వెంటనే మంజూరు చేసి అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల, టౌన్ కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, టౌన్ కార్యదర్శి బోయిని మల్లేశం, అధ్యక్షులు గుండ్ర రవీందర్, సంఘం కార్యకర్తలు మల్కని ఎల్లయ్య, జీడాల చంద్రయ్య, గొలుసుల సురేష్, తాడూరి నర్సింహులు, భీమ సీను, మరియాల సత్తయ్య, గర్నపెల్లి చంద్రం, పండుగ బాలమణి, ధోనికల కనకవ్వ, కర్రోళ్ల కనక లక్ష్మి, నూర్ బి తదితరులు పాల్గొన్నారు.

## నేడు చారకొండలో విద్యుత్ అంతరాయం

**చారకొండ, మార్చి 22 (జనంసాక్షి)**
చారకొండ మండల కేంద్రంలో రోడ్డు మరమ్మత్తుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ జానకిరాం నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అధికారులకు, సిబ్బందికి విద్యుత్ వినియోగదారులకు సహకరించాలని ఈసందర్భంగా ఏఈ జానకిరాం నాయక్ కోరారు.